# కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా?

- కారుకు ఓటు వేసి కాపాడుకోండి.. కడుపులో పెట్టుకుని చూసుకుంటా
- ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి



శంభునిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, నవంబర్ 14: కరెంట్ 24గంటలు ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా? మూడు గంటల కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజ్‌పల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో కౌశిక్‌రెడ్డి దంపతులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నియోజకవర్గ ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కాపాడుకుంటే, నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని చెప్పారు. నియోజకవర్గంలోని రైతులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో బ్రహ్మరథం పడుతుంటే తట్టుకోలేని కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నట్లు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ ఇస్తూ రైతులను ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రాత్రిపూట కరంటు మోటార్లు పెట్టేందుకు బావులకాడికి పోవాల్సి వస్తుందన్నారు. ఏడుసార్లు ఈటల రాజేందర్‌ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. ఉప ఎన్నికల్లో ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల మొఖం చూడలేదన్నారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో ఆసరా పెన్షన్లు, రైతుబంధు పెంపు, సౌభాగ్యలక్ష్మీ పథకంలో మహిళలకు రూ.3వేల భృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా అమలు చేయనున్నట్లు వివరించారు. గెలిచిన వెంటనే నియోజకవర్గంలో మిగతా అభివృద్ధి పనులు, బీసీ బంధు, గృహలక్ష్మీ పథకంలో దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఎమ్మెల్యేగా కౌశిక్‌రెడ్డి గెలిచిన వెంటనే నెరవేర్చేలా చూస్తానన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ అయినప్పుడు వేరే వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే ఏం అభివృద్ధి జరగదని ప్రజలు ఆలోచించాలన్నారు. తన భర్తకు ఓటేసి గెలిపించాలని కొంగుచాపి ఓటు అభ్యర్థించారు. గ్రామాల్లోని ప్రతి మహిళకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. సర్పంచ్‌లు పెండ్యాల రవీందర్‌రెడ్డి, దాసరి రమేశ్, ఎంపీటీసీలు పసరగొండ శైలజ నాగేందర్, గుబిరె సుగుణాకర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు ఎండీ జాఫర్, పిడిశెట్టి రమేశ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

## బీజేపీ నుంచి భారీ చేరికలు

కమలాపూర్, నవంబర్ 14: సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి బీజేపీ నుంచి చేరుతున్నారని ఎమ్మెల్సీ హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేశరాజ్‌పల్లి, వంగపల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరారు. దేశరాజ్‌పల్లి బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ పాషా, కార్యదర్శి ఒగ్గోజు సదయ్య, బూత్ అధ్యక్షుడు కృష్ణ, లక్ష్మణ్, భిక్షపతి, కుమార్, సమ్మయ్య, సాంబయ్య, తిరుపతి, వెంకన్న, శ్రీకాంత్, శ్రీనివాస్, వీరేశం, వెంకటేశ్వర్లతోపాటు మరికొందరు బీఆర్ఎస్‌లో చేరడంతో కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వంగపల్లిలో దేవరాజు ముత్తయ్య, దేవరాజు ఇస్తారీ, ఆకునూరి జమీన్, వంగ సందీప్, రామంచ అనిల్‌తోపాటు 40మంది బీఆర్ఎస్‌లో చేరడంతో కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. తనపై నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పేర్కొన్నారు. సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణరావు, గ్రామశాఖ అధ్యక్షులు నకిర్త రాజు, ఎండీ జాఫర్, సర్పంచ్‌లు రమేశ్, పోడేటి కమలమ్మ సారయ్య, ఎంపీటీసీలు రామస్వామి, శైలజ నాగేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేశరాజ్‌పల్లిలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పిన కౌశిక్‌రెడ్డి

# ఉద్యమ పార్టీపై నిందలు మానుకోవాలి

- ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం
- బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్

హుజూరాబాద్‌టౌన్, నవంబర్14: తెలంగాణ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌పై నిందలు వేస్తూ విష ప్రచారం చేయడం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమునకు తగదని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సూచించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని, హుజూరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లేనని ఆమె చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. మంగళవారం సిటీ సెంటర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈటల జమున తన వ్యాఖ్యలను వాపస్ తీసుకోవాలన్నారు. ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్‌కు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు లింకు పెట్టి ఓటర్ల మనసు మార్చాలని చూడడం సరికాదన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 100 సీట్లను కైవసం చేసుకుంటుందని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సభను విజయవంతం చేయాలి

ఈనెల 17న జమ్మికుంటలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకల్లా ప్రజలు సభాస్థలికి చేరుకునేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సభ ప్రాంగణంలో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమావేశంలో హుజూరాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు దాసరి రమణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మాలుగురి ప్రభాకర్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ సలీం, జే రాజేందర్, కే కిరణ్ గౌడ్, పంకాల శ్రీధర్ గౌడ్, కొలిపాక సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

# ‘సీఎం సభ’ స్థలాన్ని పరిశీలించిన సీపీ

జమ్మికుంట, నవంబర్14: ఈ నెల 17న జమ్మికుంటలో సీఎం కేసీఆర్ సభ జరుగనున్న నేపథ్యంలో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మంగళవారం పట్టణానికి వచ్చారు. సీఎం సభా స్థలాన్ని, నాయిని చెరువు వద్దగల హెలీప్యాడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి, పట్టణ సీఐ రమేశ్‌కు సలహాలు, సూచనలు అందించారు. సభకు ఎంత మంది వస్తారు..? బారికేడ్‌లు, లోనికి అనుమతి, వాహనాల పార్కింగ్, తదితర అంశాలపై చర్చించారు. హెలీప్యాడ్ నుంచి సీఎం కేసీఆర్ సభాస్థలం వద్దకు వెళ్లే రూట్‌మ్యాపు తయారు చేసుకోవాలని సూచించారు. ఒక ప్రణాళికా ప్రకారం ముందుకు సాగాలని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు, సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇక్కడ సీపీతో పాటు హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, టౌన్ సీఐ రమేశ్, ఎస్ఐలు శ్రీధర్, రాజేశ్, తదితరులున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోల్నేని సత్యనారాయణరావు

# ‘తుమ్మేటి’కి మహిళలు బుద్ధి చెబుతారు

- ‘పాడి’ కూతురుపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి
- తన తండ్రి గెలుపు కోసం ఓటు అడగడం నేరమా..?
- జమ్మికుంట ఏఎంసీ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు

జమ్మికుంట, నవంబర్14: పాడి కౌశిక్‌రెడ్డి కూతురు తన తండ్రి కోసం ఓటు అడగడం నేరమైనట్లు తుమ్మేటి సమ్మిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు సరైనవి కాదని, ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోల్నేని సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. చట్టాల మీద అవగాహన లేని తుమ్మేటికి మహిళలు తగిన బుద్ధి చెబుతారని, సమ్మిరెడ్డి అనే వ్యక్తి కనీస పరిజ్ఞానం లేని అజ్ఞానని దుయ్యబట్టారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీల ప్రచార సరళిని ప్రజలు గమనించాలని, ప్రతి అభ్యర్థి తమ బంధువులు ప్రచారం చేస్తున్న విషయాలను గుర్తు చేశారు. ఇటీవల బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కూడా కౌశిక్‌రెడ్డి భార్యనుద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. చదువు, సంస్కారం లేకుండా మాట్లాడడాన్ని తప్పుబట్టారు. ఇక తుమ్మేటి సమ్మిరెడ్డి ఇక్కడి వ్యక్తి కాదని, వలసవాద రాజకీయాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో రాకేశ్, సదానందం, శశి, వంశీ, సన్నీ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్‌రెడ్డిని గెలిపించుకోవాలి

- 27వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం



కరపత్రాలు పంచుతూ ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 27వ వార్డు అధ్యక్షుడు తాళ్ల పెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 14: అందరికీ అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని పార్టీ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 27వ వార్డు అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటా తిరిగి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. హుజూరాబాద్ పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నియోజకవర్గంలో స్థానికంగా ఉంటూ ప్రజా సేవ చేస్తున్న కౌశిక్‌రెడ్డిని పెద్ద మనస్సుతో ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చడంలో ఆయన నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసైనా ఓటర్లు కౌశిక్‌రెడ్డికి పట్టం కట్టాలన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ కొందరు కౌశిక్‌రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనను గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో హుజూరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక సమ్మయ్య, పంజాల శ్రీధర్‌గౌడ్, కుడికాల అశోక్, గోగికార్ అనిల్, తాటిపాముల తిరుపతి, రాపర్తి అన్నయ్యలింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 34, 35, 36, 40, 43 ఎలక్షన్ బూత్‌లలో 100 ఓట్ల ఇన్‌చార్జిలను కౌన్సిలర్ శ్రీనివాస్ నియమించి దిశా నిర్దేశం చేశారు.